# పేదల కష్టాలు తీరాలంటే
# కాంగ్రెస్ రావాలి



## మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు

- అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ
- రూ.500లకే వంట గ్యాస్ అందజేస్తాం..
- 9ఏండ్ల నుంచి నమ్మించి మోసం చేస్తున్న సీఎం కేసీఆర్
- పల్లెల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు
- సుజాతనగర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే వంట గ్యాస్ అందజేస్తామని, 9 ఏండ్ల నుంచి సీఎం కేసీఆర్ తెలంగాన ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని, పల్లెల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా అభివృద్ధి ఉందని మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు విమర్శించారు. కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని గరిపేట గ్రామంలో మండల అధ్యక్షుడు కసనబోయిన భద్రం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ టీపీసీసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మాటలు ఆకాశానందుతున్నాయి అభివృద్ధి నేల రాలుతుంది తప్ప ఎక్కడ కూడా గ్రామాల్లో అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. సరైన రోడ్లు, నీళ్లు, నిధులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పిన గానీ ఈ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పుడు దాకా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి, పోడు భూములకు పట్టాలు, రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన కేసీఆర్ మాటలు తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం బాగుండాలంటే ఇప్పుడున్న పరిస్థితులలో అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, జిల్లా ఓబీసీ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్,బీరెల్లి వీరభద్రం, సైదులు, బిరెల్లి విరభద్రం, సాయి, సాంగు యలాద్రి, సైదులు, లింగమల్లు, యార వెంకన్న,సీతారాములు, బొడ రావి, నర్సింగ్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

### సోములగూడెం ప్రజలతో పోట్ల ముఖాముఖి..

పాల్వంచ మండలం సోములగూడెం గ్రామంలో ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదవారి కష్టాలు లేని ఇంద్రమ్మ రాజ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడికి 500 రూపాయలకే సిలిండర్ మరియు భూమి ఉన్న వారికి ఇల్లు కట్టుకోడానికి 500000 రూపాయలు ప్రభుత్వ మంజూరు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, రావూరి నాగేశ్వరరావు, గరిపేట ఎంపీటీసీ కసానబోయిన భద్రం, కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, జిల్లా ఓబీసీ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు జమ్ముల రాజశేఖర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాప శ్రీనివాస్, పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హెచ్ మధు, భోగి సత్తమ్మ, మరియు సోమల గూడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ లీగల్ ఎయిడ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. శ్యాం శ్రీ

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

పెండింగ్ లీగల్ ఎయిడ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. శ్యాం శ్రీ అన్నారు. శనివారం కోర్ట్ హాలులో జరిగిన మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశంలో కోర్టులో పెండింగ్ లో ఉన్న లీగల్ ఎయిడ్ కేసుల వివరాలను న్యాయమూర్తి పరిశీలించారు. పెండింగ్ లీగల్ ఎయిడ్ కేసులను త్వరీత గతిన పరిష్కరించుకోవాలని, కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి, మానిటరింగ్ కమిటీ మెంబర్ జీవికే మనోహర్ రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం..

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**



రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర మురళి (30) తన మేనకోడలు ఓనీల అలంకరణ వేడుక ఎన్టీఆర్ జిల్లా సూరారం గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మురళితో పాటు కుటుంబ సభ్యులు అందరూ ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి అక్కడ నుంచి తన స్వగ్రామం అన్నారుగూడెం గ్రామానికి వస్తుండగా తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామం వద్ద అతని బైకును కారు ఢీకొనడంతో మురళి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై ఉన్న అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తండ్రి సుంకర రాజారావు గ్రామ ప్రజలతో కలివిడిగా ఉండేవారు. కుటుంబ సభ్యులందరూ సంతోషంగా కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా ఆకస్మికంగా ఈ ప్రమాదం జరగడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## మహిళలకు రక్షణ కవచం

# గృహహింస నిరోధక చట్టం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)

గృహ హింస నిరోధక చట్టం మహిళలకు రక్షణ కవచంలా ఉంటుందని, చట్టాలు ఎన్ని ఉన్నప్పటికిని నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలకు వేధింపులు ఎదురవుతున్నాయని న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న న్యాక్ సెంటర్ లో న్యాయ అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి జి.భానుమతి మాట్లాడుతూ భర్త వేధించాడనో, అత్తింటి వేధింపులు వలన మనస్థాపంతో మహిళలు మానసిక వేదనకు గురవుతున్నారని అలాంటి వారికి గృహ హింస నిరోధక చట్టం అండగా నిలుస్తుందని తెలిపారు. చాలామందికి తమకు చట్టం సహాయం చేస్తుందనే విషయం కూడా తెలియదని అన్నారు.




కొందరు కుటుంబ గౌరవం కోసం, మరి కొందరు బయటకు వస్తే తమ పిల్లల పరిస్థితి ఏంటి అనే రకరకాల కారణాలతో వేదనకు గురి అవుతున్నారు అని తెలిపారు. సెక్షన్ 498(ఏ), 406, 323, 354ల ప్రకారం గృహంస కేసులలో నిందితులకు శిక్ష పడుతుందని అన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నట్లయితే ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో దరఖాస్తు ని ఇవ్వడం ద్వారా సమస్యని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, ట్రెజరర్ సంతోష్ సాహు, మెండు రాజమల్లు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ,నాగ స్రవంతి, న్యాక్ సెంటర్ నిర్వాహకురాలు బేబీ , న్యాయవాదులు లక్ష్మీ సరిత రమేష్ మహిళలు పాల్గొన్నారు.








## ఉచిత బియ్యం పంపిణీ

శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచితంగా బియ్యాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్‌కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.



## పెండింగ్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**ఐడీసీ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారితో రేగా భేటీ**

శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)

హైదరాబాదులోని ఐడీసీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలు మైనర్ ఇరిగేషన్ స్కీములు మరమ్మత్తులు, ఇతర పెండింగ్ కాలువలు పనులపై సమీక్ష, కొత్త లిఫ్టుల పై డిపిఆర్‌లు రెడీగా ఉన్న లిస్టులను త్వరగా రీతిన ప్రారంభం చేయాలని ఐడిసి చైర్మన్‌ను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ వేణుగోపాల చారి.. సాధ్యమైనంత త్వరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ విద్యాసాగర్ గారు తదితరులు పాల్గొన్నారు.




## జేఈఈ మెయిన్స్‌లో రెసొనెన్స్ టాప్ స్కోరింగ్

హైదరాబాద్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)

రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్, విధ్యార్ధులు అద్భుతమైన ప్రదర్శనతో ఈరోజు ప్రకటించిన ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ 2023లో చరిత్ర సృష్టించారు. రెసొనెన్స్ అనేది ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఇటి, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో రెసొనెన్స్ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్. హైదరాబాద్‌లోని రెసొనెన్స్ జూనియర్ కాలేజీలకు చెందిన నలుగురు విద్యార్ధులు : పరీక్షలో 100 పర్సంటైల్ మరియు నలభై ఆరు మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ మార్కులు సాధించారు. మాదాపూర్‌లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో రెసొనెన్స్ హైదరాబాద్ కేంద్రాల డైరెక్టర్ పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్ధులను వారి తల్లిదండ్రులను సత్కరించారు.

# పలు ఎజండా అంశాలకు ఆమోదం

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పురపాలక సంఘ కార్యాలయము నందు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన కొత్తగూడెం పురపాలక సంఘ అత్యవసర సర్వ సభ్య సమావేశం నిర్వహించుట జరిగినది. ఈ సమావేశము పలు ఎజండా అంశములను చర్చించి ఆమోదించడం జరిగినది. కొత్తగూడెం పురపాలక సంఘములో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుచున్న సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి నెల వారీ వేతనములు రూ.550.00 లక్షలు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదము ఆమోదించుట జరిగినది. పట్టణము లోని అన్ని వార్డుల పరిధిలోని ప్రధాన కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు రూ.20.00 లక్షలు పురపాలక సంఘ సాధారణ



నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదము ఆమోదించుట జరిగినది. కొత్తగూడెం పురపాలక సంఘ పరిధిలోని రామవరం పాత డంపింగ్ యార్డ్ నందు ఉపయోగించుటకు 250కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ కొత్తది కొనుగోలు చేయుటకు రూ.12.50 లక్షలు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదము ఆమోదించుట జరిగినది. కొత్తగూడెం పురపాలక సంఘములో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుచున్న సిబ్బంది ఇ.యస్.ఐ సంబందించిన మొత్తము రూ.60,18,766లు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదము ఆమోదించుట జరిగినది. ఈ సమావేశము నందు వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ కమీషనర్ జి.రఘు, మున్సిపల్ డి.ఇ. టి.నవీన్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ యల్.వి. సత్యనారాయణ, టి.పి.యస్ బి.ప్రభాకర్, ఏ.ఇ రాము, జె.సాహితి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఘన సత్కారం

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

సింగరేణిలో పదవి విరమణ చేసిన టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ సభ్యులు సామా శ్రీనివాస రెడ్డిని, మణుగూరులో జేవిఆర్ఓసి పిట్ సెక్రటరీ జె.ఎస్.ఆర్ మూర్తిని సత్తుపల్లిలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఉమామహేశ్వర రావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూచంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వాసు, పిఓ వెంకటాచారి, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ పాల్గొని జె.ఎస్.ఆర్ మూర్తిని సన్మానించడం జరిగింది. సామా శ్రీనివాస్ రెడ్డిని మణుగూరులో టీబీజీకెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, సెంట్రల్ కమిటీ సభ్యులు మురాద్, జిఎం కమిటీ మెంబర్ జోసెఫ్, శ్రీనివాస్, రాజీరు, పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్,పిఇ సీనియర్ పిఓ దాస్, ఘనపనేని శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ రమేష్ ,కిష్టారం ఓసి పిట్ సెక్రటరీ మురళి, జిఎం కమిటీ మెంబర్ చెన్నకేశవ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చారి, బ్రాంచ్ సెక్రటరీ సందరి శ్రీనివాస్ ,మాధవరెడ్డి,యూసుబ్, శీను ,సురేష్, కోటేశ్వరరావు , వెంకటేశ్వర్లు అఖిల్,నాగ ప్రకాష్,చంద్ర మౌళి, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.

# ఏప్రిల్‌లో 113% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన

# కొత్తగూడెం ఏరియా

- ఇప్పటి వరకు 499 వారసులకు కారుణ్య నియామకాల అవకాశాలు
- కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావు
- ఏప్రిల్ నెల ఉత్పత్తి, కార్యక్రమాలపై విలేకరుల సమావేశం




**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలకు కొత్తగూడెంఏరియా కు నిర్దేశించబడిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.43 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని, ఏప్రిల్ నెలలో రోడ్డు, రైల్ ద్వారా 13.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అని కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావు పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 499 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 54



మంధికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని కొత్తగూడెం ఏరియా 369 దరఖాస్తులకు గాను 348 మంది మంజూరు పత్రాలు అందచేశామని, మిగిలిన 17 సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. అదే విధముగా10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు తీసుకొన్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను సరైన పత్రాలు సమర్పించినచో మే నెల జీతంతో ఇవ్వటం జరుగుతుంది అని తెలియచేశారు.

ఏప్రిల్ నెలలో జరిగిన కార్యక్రమాలు :

1.తేదీ:01.04.2023న కొత్తగూడెం ఏరియా జిఎం జే.రమేశ్ రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజల లబ్ది కొరకు గౌతమ్ ఖని ఓసి ఈసి కండిషన్‌లోని కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో బాగంగా రామవరం సివిల్ ఆఫీసు ప్రాగణంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్) ను ప్రారంభించారు.

2.తేదీ: 01.04.2023 న జికేఓస్సి అండ్ జేవిఆర్ఓసిద నందు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో భాగముగా 01.01.2023 నుండి 14.06.2023 మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

3.తేదీ12.04.2023 న సింగరేణి డైరక్టర్(పి అండ్ పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి పివికే-5 గని నందు నూతనముగా ఏర్పాటు చేసిన 750 కేవిఏ డీజిల్ జనరేటర్‌ను ప్రారంభిచారు.

4.తేదీ. 14.04.2023న భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కొత్తగూడెం ఏరియా లోని అన్నీ గనులు, డిపార్ట్మెంట్‌ల నందు, రుద్రంపూర్ మార్కెట్ ఏరియా, రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ నందు ఘనముగా నిర్వాహించడం జరిగింది.

5.తేదీ: 24.04.2023న '6' మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం ఎన్.సుధాకర రావుతో పాటు ఎస్ఓ టు జిఎం శ్రీరమేష్, డిజిఎం ఫైనాన్స్ టి.రాజ శేఖర్, ఇంచార్జ్ ఏజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, డివై.ఎస్ఈ (ఐఈడి) కే.రాధా నాగభూషణం, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, సీనియర్ పిఓలు సుధాకర్, ఎం.మురళి, కొఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.



## వాడవాడలా మేడే ఉత్సవాలు జరుపుదాం

**కార్మిక వ్యతిరేఖ విధానాలపై నిరసనగా మేడేను జరుపుదాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

ప్రపంచ కార్మిక డొనోత్సవం మేడేను మే 1న బస్తీలు, గ్రామాలు, కార్మిక క్షేత్రాల్లో ఘనంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పార్టీ, యూనియన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు జరిగిన కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల విస్తృత జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతోందని, ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి కార్పొరేట్ పెట్టుబడి దారులకు, పరిశ్రమల యాజ్నమ్యాలకు కార్మికుల శ్రమను చాచిపెడవు తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను, స్టాంస్థలను అదానీ, అంబానీలాంటి కార్పొరేట్లకు కట్టబెట్టి కార్మికులను, ఉద్యోగులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. ఈ పరిస్థితిలో మేడే ఘనంగా జరిపి కార్మికులు, ఉద్యోగులు, ప్రజల వ్యతిరేకతను కేంద్రానికి చాటాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై శ్రీనివాసరెడ్డి, దమ్మాలపాటి శేషయ్య, భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, దీటి లక్ష్మీపతి, భూక్యా శ్రీనివాస్, అక్తర్, జక్కుల రాములు, రాంబాబు, అబ్బులు, ఆరెళ్ళు కృష్ణ, పాషా, యాకూబ్ పశ, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్ మిలాప్

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. పండుగ ఆనందం సంబరాలు అందరితో కలిసి పంచుకోవాలన్న భావనతో కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి ఆనందాలను పంచుకోవాలని రచయిత, అనువాదకులు ఉస్మాన్ ఖాన్ అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సంత గ్రౌండ్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మానవ జీవిత మర్మాన్ని వివరించే ఖురాన్ గ్రంథం అవతరణ ప్రారంభం అయిన నెల రంజాన్ మాసం అని, ఈ గ్రంథం మానవులందరికీ కోసం






అవతరించిందన్నారు. మనమందరం పరస్పరం సోదరులమేనని, మానవులందరు ఒకే జంట ఆదాం హవ్వాల సంతానం అన్నారు. పరస్పరం ప్రేమానురాగాలు పంచుకోవాలని, మనుషులను ప్రేమానురాగాలతో కలిపి ఉంచేదే మతం అని, మన కోసం మనం బతకడం కాదని, పరుల కోసం బతకడంలోనే బతుకుకు అర్థం ఉందన్నారు. సర్పంచ్ గుమ్మడి సాగర్ వీలైనంత వరకు మన స్వార్థం వీడి మానవ సేవలో లభించిన జీవితాన్ని అంకితం చేయాలన్నారు. ఆరోగ్యం ఐశ్వర్యం అల్లాహ్ ఇచ్చిన వరాలను సమాజ హితం కోసం వినియోగించాలని కోరారు. టిబిజికేయస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ధర్మ గ్రంధాలు బోధించే బోధనలను ఆచరించినప్పుడే జీవితం సుఖమయం అవుతుందన్నారు. జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు షారుఖ్ యజ్దానీ మాట్లాడుతూ ఉపవాసాలు మనిషిని మనిషిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతుడిగా మారేలా శిక్షణ ఇస్తాయని, మిగతా పదకొండు నెలలు కూడా ఆ శిక్షణ కు అనుగుణంగా భయభక్తులు కలిగి జీవించాలన్నారు. మథర్ థెరీసా సేవ సంస్థ స్థాపకుడు గూడెళ్ళి యాకయ్య మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కల్గి విరాజిల్లుతున్న భారత్ దేశం లో కులమతాలకు అతీతంగా అందరూ ఇలా పండుగ ఆనందాలను పంచుకోవడం హర్షణీయం అని అన్నారు. పట్టణ అధ్యక్షులు షేక్ ఆలం వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మాజిద్ రబ్బానీ, షేక్ షమీం, మహిళా అధ్యక్షురాలు ఫాతిమా, పర్వీన్ సుల్తానా, ఆషా వర్కర్లు, పెద్ద సంఖ్యలో హిందూ, క్రిష్టియన్ ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిలో ఉజ్వల పాత్ర కార్మికులదే..

- **కార్మికులు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది**
- **శ్రమకు తగ్గ గుర్తింపు దక్కటం లేదు**
- **పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు**
- **మే డే సందర్భంగా డా. జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రామిక శక్తి కార్యక్రమం**
- **ఎంపిక చేసిన శ్రామికులకు శ్రామిక రత్న అవార్డులు**

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

సంపద సృష్టిలో ఉజ్జలమైన పాత్ర కార్మికులదేనని, కార్మికులు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, శ్రమకు తగ్గ గుర్తింపు దక్కటం లేదని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తు వివిధ



రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రామికులకు శ్రామిక రత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 30 తేదీన ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్బులో నిర్వహించబడుతుందని డా.గడల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సమాజ అభివృద్ధిలో, సంపద సృష్టిలో ఉజ్జలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. శ్రామికులు లేకుండా సమాజం అభివృద్ధి కాదని... వారు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అలాంటివారికి శ్రమకు తగ్గ గుర్తింపు దక్కటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు శ్రామికులు కార్మికులకు అందరూ కలిసి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని, ఎనిమిది గంటల పని దినాన్ని ప్రకటించాలని పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమం నిర్వహించి మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారన్నారని డా.గడల వివరించారు. దేశ సమగ్రాభివృదధికి తోడ్పాటునందిస్తున్న ఉత్తమ శ్రామికులను గుర్తించి, సన్మానించుకొనెందుకు డా.జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రామిక శక్తి కార్యక్రమాన్ని రూపొందించామని, ఇందులో భగంగా ఎంపిక చేసిన శ్రామికులకు శ్రామిక రత్న అవార్డులు అందజేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి కార్మిక కర్షక శ్రామిక సోదరులే కాకుండా, స్థానిక జనులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యం ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి కవరేజ్ ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.



## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘన సత్కారం

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో చుంచుపల్లి ఎంపీడీఓ సకినాల రమేష్ బదిలీ పై లక్ష్మీదేవిపల్లి వెళు న్నందున ఎంపీపీ బాధవత్ శాంతి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచెర్ల చంద్రశేఖర్, తహసీల్దార్ వనం కృష్ణ ప్రసాద్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, గౌరవ ఎంపీటీసీలు కుషణ వీరభద్రం, ముక్తి సరస్వతి, ఆరిఫ్, ఉర్దూ ఘర్ డైరెక్టర్ ఖయ్యూమ్,సర్పంచ్ బానోత్ గోవింద్, బాబూరావు, సాగర్, సరితా జ్ఞాన మూర్తి, కాశీ, బానోత్ రాందాస్, నాగేందర్, జడ్పీ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఘనంగా ఈద్ మిలాప్

**శామ్, ఏప్రిల్29(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. పండుగ ఆనందం సంబరాలు అందరితో కలిసి పంచుకోవాలన్న భావనతో కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి ఆనందాలను పంచుకోవాలని రచయిత, అనువాదకులు ఉస్మాన్ ఖాన్ అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సంత గ్రౌండ్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మానవ జీవిత మర్మాన్ని వివరించే ఖురాన్ గ్రంథం అవతరణ ప్రారంభం అయిన నెల రంజాన్ మాసం అని, ఈ గ్రంథం మానవులందరికీ కోసం అవతరించిందన్నారు. మనమందరం పరస్పరం సోదరులమేనని, మానవులందరు ఒకే జంట ఆదాం హవ్వాల సంతానం అన్నారు. పరస్పరం ప్రేమానురాగాలు పంచుకోవాలని, మనుషులను ప్రేమానురాగాలతో కలిపి ఉంచేదే మతం అన్నారు.